Postal Regd. No. VSP-142/07-09

## ✶ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

**CHRISTAVANAADU** *Telugu Fortnightly Circulated in Andhra Pradesh*

*17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION, BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40*

**RNI APTEL /2006/17980**
*e-mail : christavanaadu1@yahoo.co.in.*

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 21 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 జూన్ 16-30 పేజీలు : 8 వెల : రూ. 5/-




(గత సంచిక తరువాయి...)

పరలోకపు తండ్రియైన దేవాది దేవుని అద్వితీయ కుమారుడే మన రక్షకుడైన యేసుక్రీస్తని శాస్త్రాన్ని తనలో యిముడ్చుకొని శాస్త్రాతీతమైనదిగా నిరూపించుకొనుచున్న బైబిలు సాక్ష్యమిస్తుంది. దేవుని కుమారుడే ప్రభువైన యేసుక్రీస్తని శాస్త్రీయ రుజువులనెన్నో కనబర్చు బైబిలు చెప్పిన లేఖనాలను క్రైస్తవులు సంపూర్ణంగా విశ్వసిస్తారనుట అతిశయోక్తికాదు సుమా! యేసుక్రీస్తు దేవుని కుమారుడని బయల్పరచిన బైబిలు ఆయనను గూర్చి ఇంకేమంటుందో చూద్దాం..

**✶ సమస్తమును "ఆయన" (యేసుక్రీస్తు) మూలమున కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు. ఆయనలో జీవముండెను.**

యేసుక్రీస్తు మూలముననే సమస్తము కలిగిందని ఆయన లేకుండా ఏమీలేదని ఆయనే వాక్యమైన దేవుడని ఆయనలో జీవముందనియు బైబిలు చెప్తుంది. అందునుబట్టి బైబిలును సాక్ష్యంగా కలిగి క్రైస్తవులు ఆయనను గూర్చి సాధ్యమైనంతవరకు చెప్తారు. అలా ప్రకటింపవలసిన బాధ్యత ప్రతి వారిపై ఉందనియు బైబిలునందు చూస్తాం. అది ప్రభువిచ్చిన ఆజ్ఞగా, ఆయన క్రైస్తవులకు చెయ్యుమని అప్పగించిన ఒకే ఒక పనిగా గుర్తించువారే నిజ క్రైస్తవులు. ఆయనను గూర్చి సువార్తగా క్రైస్తవులు, ఇతరులకు ప్రకటించుట లోక విదితమే. ఎందుకు క్రైస్తవులలా ప్రకటిస్తారు అని ఆలోచిస్తే దానికి

2లో...

### మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?



కె.ఎ.పాల్ × కాంగ్రెస్



7లో...

### పరిశ్రమల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహం

6లో...

### అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం...

**చాకిరేవు**


5లో...



### దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

3లో...

## వంశధార రెండో దశ జాతికి అంకితం



క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: వంశధార ప్రాజెక్టు రెండోదశ కింద 30 వేల ఎకరాల సాగునీరు అందించే పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా ఆముదాల వలస మండలం కృష్ణాపురం వద్ద జూన్ 14వ తేదీ సాయంత్రం జాతికి అంకితం చేశారు. అనంతరం మునసబు పేట వద్ద జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ గోదావరి మిగులు జలాలను దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా తెలంగాణాలోని ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రాయలసీమ, కోస్తాలోని నెల్లూరు, గుంటూరు జిల్లాలోని అనావృష్టి ప్రాంతాలను మళ్లిస్తే తప్పేమిటని ప్రశ్నించారు.సముద్రంలో కలిసి వృధా అయినా పర్వాలేదని చుక్కనీటిని తరలించరాదని తెలుగుదేశం నాయకులు హైదరాబాద్ జలసౌధ వద్ద ధర్నా చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. వృధా అవుతున్న నీటిని సద్వినియోగం చేయడం తమ ప్రయత్నం అని ఆయన అన్నారు.

## పోలీస్ కమిషనర్‌గా సాంబశివరావు



క్రైస్తవనాడు ప్రతినిధి, గ్రేటర్‌విశాఖ: విశాఖ నగర పోలీస్ కమీషనర్‌గా ఎన్. సాంబశివరావు బాధ్యతలు స్వీకరించారు. రాయలసీమ ఐ.జి.గా పనిచేసిన సాంబ శివరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. 1970-74 మధ్య కాలంలో విశాఖలో బి.టెక్ పూర్తిచేసి తరువాత కాన్పూరు ఐ.ఐ.టి.లో ఎంటెక్ చేసిన సాంబశివరావు

2లో...

## పాత్రికేయులకు ప్రభుత్వం సాయపడాలి



క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: సమాజాభ్యున్నతికి ఎనలేని సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇతోధికంగా చేయూత నివ్వాలని, బీమా, భద్రత, వైద్యంతోపాటు ఇతర సదుపా యాలు కల్పించాలని ఎంపీ ఎర్రంనా యుడు కోరారు. ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో వైశాఖి జలఉద్యాన వనంలో జరిగిన పాత్రికేయుల పిల్లలకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఎపియు డబ్ల్యుజె , ఎపిఇఎంజెఎలు ఏటా ఉపకార వేతనాలు అందివ్వడం ముదావహమన్నారు. విశాఖ రూరల్ జర్నలిస్టులకు ఏటా రూ.లక్ష బీమా ప్రీమియం చెల్లిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనీయు లన్నారు. చోడవరం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాత్రికేయుల మాదిరిగానే వారి పిల్లలు కూడా ఉన్నతస్థానాల్లో ఉండాల న్నారు. అర్బన్ జిల్లా విలేకరులకు కూడా బీమా సౌకర్యం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ-1 ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, కనక మహా లక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ వంకా యల సన్యాసిరాజు, జనప్రియ అధినేత వేణు, ఎపియుడబ్ల్యుజె నగర శాఖ అధ్యక్షుడు నారాయణ, ఎపిఇఎంజెఎ అధ్యక్షుడు బాబూరావు, యూనియన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బ్రహ్మానం దం, విజెఎఫ్, ఉపాధ్యక్షుడు జనార్ధన రావు, పాలూరి శేషుమాంబ తదితరు లు పాల్గొన్నారు.

## ✶ సహోదరులు ఐక్యత కలిగినివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

*(మొదటి పేజీ తరువాయి...)*

లేఖనమిచ్చు సమాధానమెంత గొప్పదో చూసి ఘనపరుద్దాం.

**✶ ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని రాజ్యనివాసులనుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది. ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు.**

ప్రియులారా పై లేఖనభాగం ఆసాంతం జాగ్రత్తగా చదివారని భావిస్తూ యేసుక్రీస్తుని గూర్చి దైవగ్రంథం ఇంకేమి చెప్తుందోనని చూస్తే తరువాత వచనాల్లోనే...

**✶ ఆకాశమందున్నవియు భూమి యందున్నవియు దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవి గాని, అవి సింహాసన ములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను "సర్వమును" ఆయనయందు సృజింపబడెను. సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింప బడెను. "ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు" ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు"**

బైబిలు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి ఎంతో చక్కటి సాక్ష్యమిస్తూ ఆయనను "సర్వశక్తునిగా" నిరూపించుటలేదా?

బైబిలు నిరూపణనే ఎందుకంగీకరించాలనే వారికి జవాబిచ్చి ఒప్పించుటకైనను క్రైస్తవులందరు బైబిలును గ్రహించాలి. ఎటువంటి ప్రశ్నకైననూ, పరీక్షకైనను బైబిలు సంపూర్ణంగా నిలబడి తన ఆధిక్యతను నిరూపించుకొనగలదని గ్రహించుట అవశ్యం. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలిచ్చు మరొక సాక్ష్యం లేఖనాలలో....

**✶ దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరాకారముగా క్రీస్తునందు నివసించుచున్నది**

దేవుడే ఈ విశ్వాసానికి కారణమని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆస్తికులు నమ్ముదురు. కానీ ఆ దేవుడెలా ఉంటాడని ప్రశ్నిస్తే ప్రశ్నగానే ఉండిపోతుంది. ఎందుకనగా దేవుని ఎవరూ చూడలేదని, చూడలేరని అనేక గ్రంథాలు ఘోషిస్తున్నాయి. అనేకుల అభిప్రాయం కూడా అదే. అయితే దేవుని గూర్చి ఎలా తెలుసుకోవాలి, ఆయన సర్వశక్తిమత్వానికై సంబంధించు విషయాలను గూర్చి ఆలోచన లెలా చేయాలి, గ్రహించాలనుకునేవారికి బైబిల్ శ్రేష్టమైన గ్రంథమని క్రైస్తవులు ప్రకటించుట తెలియునిదెవ్వరికి! దేవుడు మానవులకు తన్ను ప్రత్యక్షపరుచుకోవాలంటే అవతరించాలి. శరీరుడుగా తన్నుతాను ప్రత్యక్షపరచుకోవాలి. అపుడే మానవ నేత్రాలు చూడగలవు, ఎందుకంటే ఆత్మయైన దేవుని చూచే రీతిగా మానవనేత్రాలు నిర్మింపబడలేదు గనుక, అలా ఎవరైనా భూమిపై ఇంతవరకూ జీవించారా అని చరిత్రనందు చూస్తే... పరిశీలిస్తే... ఒక్క ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే దేవత్వము యొక్క సర్వ సంపూర్ణతతో అనగా సర్వశక్తునిగా, పరిపూర్ణత, పరిశుద్ధతో జీవించినట్లు తెలుస్తుంది. ఎందరో చరిత్రకారుల సాక్ష్యాలు, శిష్యుల, ప్రజల, పరిపాలకుల నాటి రచనలు నేటికి సాక్ష్యంగా లోకాన నిలచి ప్రభువును స్తుతిస్తున్నాయి. ఆయన్ను మానవ చరిత్ర కాలాన్ని లెక్కించుటకు శకపురుషునిగా గుర్తింపజేసాయి.

లోకంలో ఎన్ని బిరుదులు ఎందరికున్నను శకపురుషుడు ఒక్కడే. ఆయనే దేవత్వమును దేవతత్వాన్ని లోకానికి చూపిన మార్గదర్శి మనప్రభువైన యేసుక్రీస్తు.

అందును బట్టి దైవకుమారుడైన యేసుక్రీస్తును సర్వశక్తునిగా వర్ణించి వ్రాయుటకు ప్రేరణనిచ్చిన తండ్రియైన దేవునికి స్తోత్రములు.





వశిష్ట

యూనివర్సల్ మ్యారేజెస్

క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల

కన్వర్టెడ్ క్రిస్టియన్స్

సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
|---|---|
| 1-9-286/2, బస్టాప్ దగ్గర, రామనగర్ గుండు, హైదరాబాద్-500044 ఫోన్ : 040-27074090, 9393608090, 9247802007 | 2-5-305/ ఐబిబి లేన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001, ఫోన్ : 0870-3209080 9394608090, 93463 57360 |


# పోలీస్ కమిషనర్‌గా సాంబశివరావు

**(మొదటి పేజీ తరువాయి...)**

1984లో మొదటిసారిగా ఐ.పి.ఎస్‌కు ఎంపికయ్యారు. శిక్షణ పూర్తిచేసిన తరువాత మొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిఓ ఎ.ఎస్.పి.గా బాధ్యతలు చేపట్టి రెండేళ్ళు పనిచేశారు. అక్కడి నుండి నిజామాబాద్ ఎ.ఎస్.పిగా వెళ్ళారు. తదుపరి పదోన్నతిపై ఎస్.పి.గా మెదక్‌లో మూడేళ్ళు పనిచేశారు. అనంతరం రంగారెడ్డి, గుంటూరు ఎస్.పిగా మూడున్నరేళ్ళు బాధ్యతలు నిర్వహించి, హైదరాబాద్ హెడ్‌క్వార్టర్ డి.ఎస్.పి.గా సంవత్సర కాలం పనిచేశారు. మళ్ళీ నిజామాబాద్ ఎస్.పి.గా రెండేళ్ళు పనిచేసిన సాంబశివరావు ఇంటెలిజెన్స్ ఎస్.పిగా కూడా రెండున్నరేళ్ళు పనిచేశారు. ఆ తదుపరి పదోన్నతిపై హైదరాబాద్ రేంజ్ డి.ఐ.జి.గా, సి.ఐ.డి. ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా రెండున్నరేళ్ళు పనిచేసిన సాంబశివరావు గత రెండేళ్ళుగా రాయలసీమ ఐ.జి.గా పనిచేస్తూ ఇప్పుడు పోలీసు కమీషనర్‌గా విశాఖకు వచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సి.పి.సాంబశివరావు, బదిలీపై వెళుతున్న కౌముది పోలీస్ వెల్ఫేర్ కోసం పోలీస్ బ్యారెక్స్‌లో ఏర్పాటుచేసిన 'సుభిక్షా' కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అదేవిధంగా పోలీస్ ఆసుపత్రి, పాపాహోంని సందర్శించారు. ఈ సందర్భంగా సిపి సాంబశివరావు మాట్లాడుతూ కౌముది విధానాలను కొనసాగిస్తానని, నేరాల అదుపునకు, శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డి.సి.పి. గోపాలరావు, ట్రాఫిక్ డి.ఎస్.పి. విశ్వప్రసాద్ తదితర ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు క్షమాపణలు చెప్పిన రైల్వే డిఆర్ఎం

క్రైస్తవనాడు ప్రతినిధి, విశాఖపట్నం: కేంద్రమంత్రి టి.సుబ్బరామరెడ్డి రైల్వే అధికారులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రసాభాస జరిగింది. డి.ఆర్.ఎం వైఖరిపై విలేకరులు మంత్రిని నిలదీశారు. ఆందోళన చేశారు. మంత్రి సుబ్బరామిరెడ్డి ఎంతగా నచ్చజెప్పినా విలేకరులు వినలేదు. తప్పని పరిస్థితిలో డి.ఆర్.ఎం ఇంద్రాఘోష్ విలేకరులకు క్షమాపణ చెప్పారు. దాంతో విలేకరులు ఆందోళన విరమించారు.

వివరాల్లోకి వెళితే కేంద్రమంత్రి టి.సుబ్బరామిరెడ్డి డి.ఆర్.ఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విషయాలు అన్నీ చెప్పిన తరువాత, విశాఖ నుండి ఒరిస్సా వైపుకు రైళ్ళు తరలిస్తున్నారని దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని విలేకరులు కోరారు. దీనికి ఎవరూ సమాధానం చెప్పకుండానే ప్రెస్‌మీట్ ముగిసిందని ఇంద్రా ఘోష్ కోపంగా అన్నారు. దీంతో పాత్రికేయులు ఆందోళన చేసారు. చివరకు క్షమాపణ చెప్పడంతో సమావేశం ముగిసింది. అధికారులు చెప్పింది రాసుకొని వెళ్ళిపోవడమే ప్రెస్ మీట్ కాదని విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని విలేకరులు అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యేలు, కలెక్టర్, డిప్యూటీ మేయర్, రైల్వే జిఎం. ఖురానా తదితరులు పాల్గొన్నారు.

**గమనిక**

**✶ గుర్తువున్న వచనాలు**

**పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.**


## క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికలోప్రకటనల ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 7,000/- | 4,000/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 12,000/- | 6,500/- | 3,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 18,000/- | 10,000/- |
| మధ్య పేజీల్లో | 18,000/- | 10,500/- | 6,000/- |
| చివరి పేజీ | 24,000/- | 13,500/- | 9,000/- |

వివరాలకు

సెల్ నెం.9849134647, 9393121588, 9866113513

మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

**క్రైస్తవనాడు పాతపేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి 2007 జూన్ వరకు మొత్తం 20 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

*కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.*

***సెల్ : 98491 34647***

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 21 జూన్ 16-30, 2007

## ఆధ్యాత్మికం ★ రాజకీయం

నేటి దినాల్లో ఆధ్యాత్మికతను రాజకీయం ఆక్రమించుకొనుటను చూస్తున్నాం. ఆధ్యాత్మికులకు, రాజకీయనాయకులకు ఉన్న తేడాను గుర్తించవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. ఆధ్యాత్మికవేత్తలు మానవులను ముక్తిపథం వైపు నడుపుతారు. రాజకీయులను మన భౌతికావుసరాలను తీర్చుటకును విధాన పరమైన పరిపాలన చేయుటకు మనమే ఏర్పాటు చేసుకున్న వారని గుర్తించాలి. వారు అధికారంలో ఉంటే విధానపరమైన నిర్ణయాలతో ప్రజల సాధకబాధకాలు తీర్చువారిగా కనబడ్తారు. ప్రతిపక్షంలో ఉంటే ప్రభుత్వాన్ని సక్రమంగా ప్రజావుసరాలను గుర్తించునట్లు చేయాలి. ఆధ్యాత్మికం యొక్క పని దీనికి పూర్తిగా భిన్నం. మనస్సును సక్రమంగా నడిపి ఆత్మను రక్షించుటను గూర్చి ప్రయాసపడుతుంది. ఆధ్యాత్మికం మానవజీవితాలను ప్రశాంతత వైపు నడుపుటకే అధిక ప్రాధాన్యతను కనబరుస్తుంది. దీనికి భిన్నంగా నేడు ఆధ్యాత్మిక నాయకులనబడినవారు రాజకీయాలలో తలమునకలుగా లీనమై పోవుటను చూస్తున్నాం. ఇదెంతమాత్రము హర్షింపదగిన పరిణామం కాదని ఆధ్యాత్మికుల్లోనే అధికశాతం వారి అభిప్రాయం. ఇటువంటివారిని గూర్చి ఎక్కువగా వినబడేమాట.. రాజకీయాలను గూర్చి మాట్లాడి ప్రభుత్వాన్ని, అధికారుల్ని ఇరుకున పెడితే తమకు మరింత గుర్తింపు వస్తుందని తమకు కావల్సినవన్నియు సుళువుగా సమకూర్చుకోవచ్చని, దానికి ప్రభుత్వం ఎటువంటి ఆటంకాలు పెట్టదని తద్వారా మేలులు పొందువారని. ఇటువంటి భావాలున్న ఆధ్యాత్మిక వాదులు అతితక్కువ శాతమే. వీరివలననే ప్రజాజీవనంలో అనేక అలజడులు వస్తుంటాయి. అసలు అటువంటి వారిని ఆధ్యాత్మికులు అని తలంచుటే పొరబాటని విజ్ఞులమాట. వీరు వీరినిగూర్చి వీరి కుటుంబాలను గూర్చియే ఆలోచించుటవలన ఇతరుల మేలు ఆలోచించువారిగా కనబడరని స్పష్టంగా గ్రహించవచ్చని అనేకుల అభిప్రాయం. రాజకీయులలైనా ఆధ్యాత్మిక వాదులైనా అందరి మేలు కోరగలగాలి. అపుడే వారి జీవితాలు అనేకులకు ఆదర్శప్రాయంగా కనబడ్తాయి. రాబోయే దినాలైనా మనకటువంటి ఉన్నత మేలులు చేసే ఆధ్యాత్మిక నాయకులు, రాజకీయులు ఇంకాఎందరో రావాలని ఆశిద్దాం!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె.

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9849134647

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

9

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విడిపించి కానానుకు నడిపించారని మనకు తెలుసు. వారొస్తున్న మార్గాలలో ఇశ్రాయేలీయులు దేవున్ని శోధించినను ఎంతో ప్రేమతో వారికి ఏది కావాలంటే అది దేవుడిచ్చినట్లును చూస్తున్నాం. వారు అడిగినది దేవునికి ఇష్టంలేకపోయినను వారు కోరినదే వారికిచ్చారు. వాక్యాన్ని చూచినట్లయితే...

**✶ నా కిష్టం కానిదాన్ని కోరుకొనిరి.**


దేవునికి ఇష్టం కానిదానిని వారు కోరుకున్నారని దేవుని వాక్యం చెప్తుంది. దేవునికి నచ్చలేదని వారికివ్వడం మానలేదు.


**✶ వారు కోరినది ఆయన వారికిచ్చెను.**


దేవునికి మనమీద ఎంత ప్రేమ ఉందో ఈ వాక్య పఠనం బట్టి మనకు సులువుగా తెలియాలి.

**✶ పగటివేళ మేఘములో నుండియు రాత్రి అంతయు అగ్ని ప్రకాశంలోనుండియు ఆయన వారికి త్రోవచూపును. అరణ్యంలో ఆయన బండలుచీల్చి సముద్ర మంత సమృద్ధిగా వారికి నీరు త్రాగనిచ్చును. బండలు నుండి ఆయన నీటి కాలువలు రప్పించెను. నదుల వలె నీళ్ళు ప్రవహింపచేసెను. ఆయన బండను కొట్టగా నీరు ఉబికెను. నీళ్ళు కాలువలై పారెను.**

అరణ్యంలో బండను చీల్చి సముద్రమంత సమృద్ధిగా నీళ్ళు ఇచ్చారు. బండను చీల్చితే మట్టి వస్తుంది కానీ నీరు వచ్చాయని వాక్యం చెప్తుంది. దేవుడు వారి గురించి ఒక అద్భుతమైన సూచక క్రియ చేసారని మనం గ్రహించగలం. బండ"లో" నుండి అని సంబోధిస్తున్నారు. నదుల వలే నీళ్ళు ప్రవహించాయని వ్రాయించారు. ఇశ్రాయేలీయులు మొత్తం జనులకు సముద్ర మంత నీళ్ళు అవసరమా? అవుసరం కాకపోయినను తన పిల్లలకు సమృద్ధిగా ఉండాలని దేవుడు ఆలోచించాడని గ్రహించుకుందాం. వారిని గూర్చి వ్రాయించిన కొన్ని వచనాలు ...







**✶ ఆయన బండను నీటి మడుగుగాను, చెకుముకి రాతిబండను నీటి ఊటగాను చేయువాడు.**

ఏ ప్రదేశంలోనైనా నీళ్ళు లేకుండా ఉండవు. అడవులలో, కొండలలో ఎప్పటికప్పుడు నీళ్ళు ఊరుతూనే వుంటాయి. మరి ప్రత్యేకంగా నీళ్ళు బండనుండి రప్పించాలంటే అక్కడ నీళ్ళు లేవని అర్థం అవుతుంది. నీళ్ళు లేని ప్రదేశాలంటే మనకు గుర్తుకొచ్చేవి ఎడారులు మాత్రమే.అంటే దేవుడు వారిని ఎడారులలో నడిపించారా?

**✶ రాత్రి వెలుగిచ్చుటకై అగ్నిని కలుగజేసెను. వారు మనవి చేయగా ఆయన పూరేళ్లను రప్పించెను. ఆకాశంలోనుండి ఆహారము నిచ్చి వారిని తృప్తి నిచ్చెను. బండను చీల్చగా నీళ్ళు ఉబికి వచ్చెను. ఎడారిలో అవి యేరులై పారెను.**

వాక్యములో చూచినట్లయితే బండను చీల్చగా నీళ్ళు ఉబికి వచ్చును. "ఎడారులలో" అవి యేరులై పారెను.

**✶ ఎడారి స్థలములలో ఆయన వారిని నడిపించెను. వారు దప్పిగొనలేదు రాతి కొండలోనుండి వారి కొరకు ఆయన నీళ్ళు ఉబక చేసెను.ఆయన కొండను చీల్చగా నీళ్ళు ప్రవాహంగా బయలు దేరెను.**

ఎడారులలో వారిని నడిపించినట్లు వాక్యాన్ని బట్టి మనకు అర్థం అవుతుంది. బండను బద్దలు చేసిన దేవుడు ఇంకేవి బద్దలు చేసి నదులు పుట్టించారో చూడండి.

**✶ భూమిని బద్దలు చేసి నదులను కలుగ జేయుచున్నావు.**

ఇంత చేసిన దేవునికి ఎంతో ప్రేమ చూపిన ఆయనకు ఇశ్రాయేలీయులు చేసిన మర్యాద ఏంటో వాక్యాన్ని ధ్యానిస్తే...

**✶ ఆయన ఆహారము ఇయ్యగలడా? ఆయన తన ప్రజలకు మాంసం సిద్ధపరచగలడా? అని వారు చెప్పుకొనిరి.**

మనం వీరిలాగే ఉన్నామా లేక దేవుడు చూపిన కృపకు కృతజ్ఞాతాస్తులు చెల్లించుచున్నామా! మనకై మనం అనుక్షణం పరిక్షించుకుందాం! రక్షణలో బలపడుతూ ముందుకు సాగుదాం.


–ఆమెన్.

-వై.ఎల్. రవిరాజు.

KSM
TRAVELS
(Abroad Services)
గల్ఫ్‌లో... ఉద్యోగావకాశాలు
D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S.,
Visakhapatnam, A.P. **Phone : 0891 - 2520714, Cell :98850 73965**



# మానవుల పట్ల దేవుని చిత్తం




ప్రియులారా! ఈ లోక జీవిత యాత్రలో అనేకులు తమ పట్ల దేవుని చిత్తాన్ని గ్రహించకయున్నారు. దేవుని చిత్తం కాకపోయిన ఇలా చేయడం నా పట్ల దేవుని చిత్తం అని ఎందరో చెప్పుకొనుచున్నారు, మోసపోవుచున్నారు. గనుక మానవులమైన మనపట్ల మొదట దేవుని చిత్తవేమిటో పరిశుద్ధ గ్రంథంనుండి కొన్ని విషయాలు ధ్యానించుకుందామా! దేవుని చిత్తమును తెలుసుకోవాలంటే కొన్ని ప్రశ్నలు మనం వేసుకోవాలి.

మనమెవరు? ఏమై యున్నాము? ఇందుకు చక్కని సమాధానం బైబిల్ గ్రంథంలో చెప్పబడింది. మనం దేవుని పిల్లలమనియు (1 యెహాను3 :1), దేవుని సంబంధులమనియు (1 యోహాను 4:4) చెప్పబడ్డాము.

అలాగే మనం దేవుని సొత్తయిన ప్రజలమైయున్నామనియు (1 పేతురు 2:9), మనం జీవముగల దేవుని ఆలయమై యున్నామనియు దేవుడు తన వాక్యం ద్వారా తెలియపర్చాడు. అందుకే ఈ లోకములో మనమందరం ఆయన చిత్త ప్రకారం జీవించాలని ఎంతో ఇష్టపడుతుంటారు.

మనకు మనం పాపులము? దేవుని దృష్టిలో మొదటి మానవుడైన నాటి ఆదాము మొదలుకొని నేటి మన వరకు అనగా మనందరము దేవుని ఆజ్ఞను మీరితిమి. పరిశుద్ధుడైన దేవుని మాటను లెక్క చేయక త్రోసివేసి, మన ఇష్టానుసారముగా జీవిస్తున్నాము. అక్రమం, అన్యాయం కలిగి అపవిత్రులమై వ్యభిచారములతోను, విగ్రహారాధనతోను, త్రాగుడు, జూదం, అల్లరితో కూడిన ఆటపాటలతోను దేవుని నామానికి అవమానం కలిగించేవిధంగా జీవిస్తున్నాం. యజమాని దేవుని యందు దైవభక్తి లేకపోగా అవిధేయత కలిగి గర్వముతో, స్వార్థముతో బ్రతుకుచున్నాము. పశ్చాత్తాపపడకుండా మారుమనస్సు పొందకుండా పేరుకి మాత్రమే క్రైస్తవులమని చెప్పుకుంటూ మొండె హృదయం కలిగి డంభముగా జీవిస్తున్నాం. అందుకే మనందరం పాపులమే .మన పాపముల వలన వచ్చు జీతం మరణం. మన పాపపు జీవితాన్ని బట్టి శిక్ష అనుభవించుటకు, మరణించుటకు పాత్రులం. అయితే మనము మరణించుట, మనము నిత్యము ఆ అగ్ని గుండములో కాలిపోవుట దేవుని చిత్తము కాదు. గనుక దేవుడే నరుడుగా (యేసుక్రీస్తుగా) కన్యయైన మరియమ్మ ద్వారా ఈ లోకానికి వచ్చి మన పాపముల నిమిత్తమై తన పరిశుద్ధమైన రక్తము కార్చి మరణించి, మన నిత్య రక్షణార్థమై తిరిగి సమాధి నుండి మూడవ నాడు సజీవుడై లేచాడు. మనకు స్థలం సిద్ధపరుచుటకు పరలోకమునకెక్కి తండ్రి కుడిపార్శ్యమున కూర్చుని యున్నాడు (మత్తయి 7: 12)లో ప్రభువా ప్రభువా అని పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే ప్రవేశించును అని యేసు చెప్పియున్నాడు. తండ్రి చిత్తము చొప్పున చేయుట అనగానేమి? ఆయన చిత్తమేమిటి? ఈ ప్రశ్నకు తగినట్లు జవాబు గూర్చి ధ్యానించుకుందాము (యోహాను 6:40 గమనించువారమై యున్నాము. కుమారుని చూచి ఆయన యందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి (దేవుని) చిత్తము. **(వచ్చే సంచికలో...)**

**– పాస్టర్ మాదం భాస్కర్, కడప**

'క్రైస్తవనాడు'లో
శుభాకాంక్షలు తెలుపు ప్రకటనలకు
రూ.300/-మాత్రమే!
(ఈ ప్రకటన సైజు)
మీ ప్రకటన ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారికి తెలుస్తుందని గుర్తించండి!

మీటింగులు,
చర్చి ఫంక్షన్లు
తదితర అవసరాలకు క్లాత్/ డిజిటల్
బ్యానర్లకై సంప్రదించండి
జెసి అమృత ఆర్ట్స్
సెల్ : 9393121588

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్నియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టీఫెన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు

- ఎడిటర్



## అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయాలను సమీక్షిస్తూ వ్రాయబడుచున్న ప్రత్యేక కథనం... 8

### ✶ వారు నోటితో ఎంత ప్రేమను కనపరచుదురు గాని వారి హృదయము లాభమును ఆపేక్షించుచున్నది

దైవారాధనల్లో అనేకరకాలు నేడు లోకాన ఉన్నట్లు మనకు. ఒకో రకంలో క్రియలు ఒక్కోరకంగా ఉంటాయి. కొన్ని రకాల క్రియలైతే చూచువారికెందరికో చోద్యంగా కనబడ్తాయి. ముందు ముందు వాటిని గూర్చి తెలుసుకుందాం. దేవుని ఎలా ఆరాధించాలి? ఎందుకు ఆరాధించాలి? అనే ప్రశ్న ఒకసారి మనకై మనమేసుకుంటే జవాబులు ఒకరివి ఇంకొకరికి భిన్నంగా వినబడ్తాయి. వాటివల్ల వాదోపవాదాలు పెరుగుతాయేగాని మన ఆధ్యాత్మిక జీవితానికి ఏ విధంగాను పనికిరావు. క్రైస్తవులమైన మనకైతే దేవుడు గ్రంధమైన బైబిలునందు పై ప్రశ్నలకు జవాబులు సంపూర్ణంగా విశదపరిచారు. వాటిని చదివి గ్రహించుకోవాలి. చదువుట అధికశాతం వారు చేస్తున్నదే. గ్రహించువారు కొంతమందిగానే కనబడ్తున్నారు. నేడు సంఘాలలో అత్యధిక శాతం చదువుకున్న వారుంటున్నారు. వారిలో అధిక సంఖ్యాకులు ఉన్నత చదువులు చదివిన వారుగా ఉన్నారనుట నిర్వివాదాంశం.

#### హెబ్రోనుసంఘం

పదవ తరగతి నుండి డిగ్రీ వరకును చదివిన వారును అధికంగానే ఉంటున్నారని మనకు తెలుసు. మరి వీరిలో ఎందరికి బైబిలుపై అవగాహన ఉంది? ఆలోచించండి! బైబిలును "ఆదివారం పుస్తకంగా" మందిరాలకు తీసుకెళ్ళి తరువాత అందేముందో అని చదివి పరిశోధించి గ్రహించువారు అతి తక్కువగా ఉంటున్నారు. ఏ సంఘాలలోనైనా సంఘస్థులను, వారి పిల్లలను బైబిలును గూర్చి ఏమైనా అడగండి, వారిలో అధిక శాతం వారు "చిత్ర విచిత్ర సమాధానాలను చెప్తూ" బైబిలుపై తమ అవగాహనా లేమిని" కనబరుస్తారు. సామాన్య చదువులనుండి ఉన్నత చదువులు చదువుకున్న వారు కూడా ఇటువంటి సమాధానాలను ఇచ్చుటకు సంకోచించని వారిగా కనబడతారని ఆంధ్రా అంతటా ఎందరో బైబిలుల పండితులు వేదన చెందుతుంటారు. ప్రియులారా! బైబిలు

#### అడ్వన్టిస్టు సంఘం

మానవులకు దేవుడిచ్చిన వరమని మనమే గ్రహించకపోతే ఎలా? ఆలోచించండి! ప్రపంచ చరిత్రను, మనకు అవుసరమైనంత వివరిస్తూ మనల్ని దేవుని చెంతకు సక్రమంగా చేర్చుటకు అవుసరమైన దైవత్వ వివరలున్న గ్రంథమే బైబిలని ముందు మనమే తెలుసుకొని ఘనపరచవలసినవారమై యున్నాము. కాబట్టి బైబిలును అవగాహన చేసుకోనటువంటివారు వారి కాపరులను మరింత వివరంగా అడిగి తెలుసుకొనబద్ధులై యున్నారని గుర్తెరగండి. బైబిలు నందున్న దేవుని మనస్సు మనకు అవగాహన కలుగుతున్న కొలదీ మన జీవితాలు, మన బిడ్డల జీవితాలు, మన కుటుంబాలు ఆశీర్వదించబడతాయని గ్రహించుకుందాం. మీ కాపర్లకు కూడా బైబిలునందున్న క్లిష్ట వివరణలు అర్థం కానపుడు పండితులను అడిగి

#### పౌలు సంఘం

తెలుపుకోవాలి. బైబిలునందు అనేక వివరణలు విశదీకరించు పండితులు ఆంధ్రాఅంతటా అనేక చోట్ల ఉన్నారు. వారు వ్రాసిన పుస్తకాలు నేడు అనేక చోట్ల లభ్యమవుతున్నాయి. పెద్దలుగా మనమావిధంగా బైబిలును సక్రమంగా అవగాహన చేసుకొనుటకు మనం ఇష్టపడి ప్రయాసపడితే దాన్ని చూసిన మన పిల్లలును అదే మాదిరి కనబరుస్తారు. ఆ సత్యవాక్యమే మనల్ని మన పిల్లల్ని ఉన్నతులుగా మలుస్తుంది. మన ఆత్మలను రక్షిస్తుంది. అందుకే గదా మనం క్రైస్తవులంగా మారాం. ప్రపంచంలోనున్న మానవులకు ఎటువంటి సందేహమొచ్చినా దైవత్వానికి సంబంధించిన ప్రతివిషయం సంపూర్ణంగా వివరించగల గొప్ప గ్రంథమే బైబిలని తెలుసుకుందాం. అందునుబట్టి సంఘాలలో కాపరి ఏమి బోధించినను అవి బైబిలునందున్న దేవుని ఉద్ధేశాలతో సరిపోయాయా లేదా అని దాని చూడాల్సిన

#### పేతురు సంఘం

బాధ్యత విద్యావంతులైన ప్రతి విశ్వాసిపై ఉందని గుర్తించుకోండి. అలా చేయనివారు ఎంతటివారైనను దేవుని ఎదుట నిలబడి లెక్క అప్పగించవలసిన వారే సుమా! దేవుడు చదువురానివారిని అడుగరు చదువుకున్న మిమ్మల్ని లెక్క అడుగుతారని గుర్తించుకోండి. చదువులతో లోక జ్ఞానం సంపాదించుకొనుటకు మీరెంత ప్రయాస పడ్డారో దేవునికి తెలియని సంగతికాదు. అందువల్ల ఇప్పటినుండైనా అలాంటివారు బహుజాగ్రత్తపడాలని ప్రేమతో తెలియ జేస్తున్నాం. బైబిలును తెలుసుకొనుటకును, మరెందరికో తెలియజేయుటకును మనకున్నదాంట్లోనే వెచ్చించి దైవాశ్వీరాదానికి నోచుకుందాం.

**(సంఘాలు, వాటి సిద్ధాంతాలపై మీకున్న అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం)**

## తెలుసుకుందాం!

- ❖ ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్‌కు పిల్లులంటే భయం.
- ❖ బనానా ఆయిల్‌కూ అరటి పండకూ ఏ సంబంధమూ లేదు. అదో పెట్రోలియం ఉత్పత్తి.
- ❖ మనిషి కుడి ఊపిరితిత్తి చిన్నదిగా ఉంటుంది. గుండె పనితీరు సౌకర్యంగా ఉండేందుకే ఈ ఏర్పాటు.
- ❖ ఒక సాధారణ మనిషి తన జీవిత కాలంలో నడిచే దూరం రెండుసార్లు భూమిని చుట్టిన దాంతో సమానం.
- ❖ ప్రాచీన గ్రీసులో ఒలింపిక్ పోటీలను చూసిన మహిళలకు మరణ దండన విధించేవారు.
- ❖ బాతులు రాత్రిపూటగానీ, తెల్లవారుఝామునగానీ మాత్రమే గుడ్లు పెడతాయి.
- ❖ తెలివైన వారి వెంట్రుకల్లో జింకు, రాగి ఎక్కువగా ఉంటాయి.
- ❖ డిశంబరు 31, 2000 నాటికి ఎవరెస్టు ఎక్కినవారి సంఖ్య 1314, ఆ శిఖరాన్ని అధిరోహించే ప్రయత్నంలో మరణించినవారి సంఖ్య 167.
- ❖ పుట్టుకతోనే సగటున 2700 కిలోల బరువుండే నీలి తిమింగలం పిల్లలు రోజుకు 90 కిలోల చొప్పున బరువు పెరుగుతాయి. మొదటి ఏడు నెలలూ తల్లి దగ్గర రోజుకు 400 లీటర్ల పాలు తాగుతాయి.
- ❖ ఏడాదిలో భూమ్మీద సుమారు కోటి భూకంపాలు వస్తాయట. వాటిల్లో మనం గ్రహించలేనివే అత్యధికం.
- ❖ మొసళ్లు ఆహారాన్ని నమలలేవు.
- ❖ నీళ్లు అందని సమయాల్లో చెట్లు మన చెవులకు వినిపించని 'మీ' అనే శబ్ధాన్ని చేస్తాయట.
- ❖ అవయవాలకు రక్తాన్ని పంపుచేసేది హృదయము.
- ❖ జీర్ణంకాని ఆహారంలోని నీటిని పీల్చుకునేది పెద్దపేగు.
- ❖ మానవుని నోటిలో గల లాలాజల గ్రంథుల సంఖ్య '6'
- ❖ నక్షత్రాలు ఏర్పడటానికి కావలసిన కనీస ఉష్ణోగ్రత -10 మిలియన్ సెంటీగ్రేడ్
- ❖ పెద్ద పేగు పొడవు - 1.5 మీటర్లు
- ❖ ఆహారాన్ని ముక్కలుగా చేయడానికి ఉపయోగపడు దంతాలు - కుంతకాలు.
- ❖ ఊపిరితిత్తులు బూడిదరంగు రంగులో ఉంటాయి
- ❖ మానవుడు నిమిషానికి 1/2 లీటర్లు లీటర్ల ఆక్సిజన్ తీసుకుంటాడు
- ❖ వాయునాళానికి మరొకపేరు - గాలిగొట్టం.
- ❖ పెద్దపేగు మొదటి భాగం - అంధనాళం.
- ❖ సూర్యునికి గల గ్రహాలు - 9.
- ❖ సూర్యునికి అన్నింటికన్నా చేరువగా గ్రహగోళం- ఇంకారస్.
- ❖ ఊపిరితిత్తుల ద్వారా శ్వాసక్రియ జరుగుతుంది
- ❖ ఇప్పటివరకు కనుగొన్న నక్షత్రాలలో పెద్దది - ఎస్సిలాన్ అరిగా
- ❖ స్వర పేటికకు మరొక పేరు - శబ్ధ పేటిక
- ❖ బాధ కలిగినపుడు గొరిల్లా గుండెలు బాదుకుంటుంది.
- ❖ సూర్యుని తరువాత భూమికి దగ్గరగా వున్న నక్షత్రం - ప్రోక్సిమా సెంటావ్‌రి.
- ❖ మనం నివసించే నక్షత్ర వీధి సముదాయం పేరు - పాలపుంత.
- ❖ మెఘాలెనిక్ మేఘము అను నక్షత్రవీధికి, భూమికి మధ్య దూరం - 155000 కాంతి సంవత్సరాలు.
- ❖ ఎరుపు రంగులో కనిపించే గ్రహం - అంగారకుడు.
- ❖ సూర్యుని తరువాత కాంతివంతమైన నక్షత్రం - సిరియస్.
- ❖ పిల్లులు తీపి పదార్థాల వాసనను బాగా పసిగట్టగలవు. గానీ తీపి రుచిని తెలుసుకోలేవు
- ❖ ఒక వయోలిన్‌ను తయారుచేయడానికి 70 చెక్కముక్కలు కావాలి.
- ❖ 17వ శతాబ్దంలో లండన్‌లో కాఫీ అమ్మకందార్లు దాన్నో దివ్యౌషధంగా ప్రచారం చేశారు. కాఫీ తాగడం వల్ల స్కర్వీ, గౌటు లాంటి వ్యాధులు నయమవుతాయని చెప్పేవారు.
- ❖ అందమైన యువతులను లావాలోకి విసిరేస్తే అగ్నిపర్వతం శాంతిస్తుందని పూర్వం నికరాగువాలో నమ్మేవారు.
- ❖ జిప్‌కోడ్‌లోని జిప్ అంటే జోన్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్.
- ❖ బల్లి ఒకే సమయంలో రెండు విభిన్న దృశ్యాలను చూడగలదు.
- ❖ ఊసరవిల్లి నాలుక దాని శరీర పొడవుకు రెండింతలు ఉంటుంది.

**-సేకరణ వై.ఎల్. రవిరాజు.**

# దశమారడానికి దశమభాగము!



– సైమన్ డేనీ



(గత సంచిక తరువాయి...)

దొంగలెవరి మీదకు దైవాశీర్వాదం రాదు – నీవు డాక్టర్, ఇంజనీర్, గౌరవంగా బ్రతికే పెద్దమనిషి, పెద్దసంస్థకు నాయకుడవు, పేరు ప్రతిష్టలున్న వ్యక్తివి, చదువుకుంటున్నవాడివి, కూలీపని చేసుకునేవాడివి, చేపలమ్ముకొనేవాడివి, బజ్జీలమ్ముకునే వాడివి, టీకొట్టు నడిపేవాడివి – ఏదైనా అవ్వచ్చు –రూలు ఒక్కటే – దొంగిలించ కూడదు! అదేంమాట? – దేవుడన్న మాట – "మీరు నాయొద్ద దొంగిలించితిరి." "ఈ జనులందరనూ నాయొద్ద దొంగిలించుచునేయున్నారు, మీరు శాపగ్రస్తులైయున్నారు." ఇది భయంకరమైన మాట. ఈ దొంగతనం ఎంతోమంది చేస్తున్నారు. ఫలితం – మన వుత్తరాలు వెళ్ళవు, బోరింగ్‌లో నీళ్ళురావు, మన ఆదాయం చాలదు, అది అంతే.

అంతేగాదు – మన పంటల్ని పురుగులు తినేస్తాయి, భూమిపంట నాశనం అవుతుంది, రావలసిన ఫలాలన్నీ ముదరకముందే రాలిపోతాయి, ఆకలి, దాహం, రోగాలు, అశాంతి, మానసికరోగాలు, సాంఘిక సమస్యలు, కుటుంబ సమస్యలు, ఉద్యోగ సమస్యలు, పిల్లల సమస్యలు ఇంకా లెక్కలేనన్ని రకరకాల సమస్యలు.

దశమభాగం దేవుడిది. ప్రతీ సంవత్సరం నీ విత్తనముల పంటలో దశమభాగమును అవశ్యముగా వేరుచేయాలి. నీ పంటలోగాని, నీ ద్రాక్షారాసములోగాని, నూనెలోగాని – కొబ్బరికాయలు, మామిడి, జామ, సపోటా, బత్తాయి, నారింజ, గోంగూర, తోటకూర, చేతిపని ఆదాయము, వ్యాపార ఆదాయము – ఇంకా – పశువులు, పక్షులు – అన్నిటిలో దేవునివాటా – పదియవ భాగము – దశమభాగము. ఇది దేవుడు పాతనిబంధనలో చెప్పిందేకాదు – దైవకుమారుడైన యేసుక్రీస్తు చెప్పిందీ అదే – జీలకర్ర, ధనియాలు, పుదీనా లాంటి చిన్నవాటిలో కూడా దశమభాగం యివ్వడం ఆపుచేయవద్దన్నాడు.

దేవునిసేవలో వున్నవారు, ఫారిన్ డబ్బు తింటున్నవారు, ప్రభుత్వసొమ్ము సంపాదించేవారు, స్వంతంగా వ్యాపారం చేసేవారు – లక్షలైనా, వందలైనా – కూలిపనివారు – ఎవరైనా వారిఆదాయంలో దశమభాగం దేవునిదని గుర్తుంచుకోవాలి. సంపన్న దేశస్థులు నూటికి 20, 30, 40 చొప్పున యిచ్చేవారు నాకుతెలుసు. దేవుడు నిన్ను బహుశా ఆశీర్వదించాలంటే నీవు దేవునికి హృదయపూర్వకం ఉదారంగా యివ్వడం నేర్చుకోవాలి. కోల్గేట్ అనే ఆయన తయారుచేసిన టూత్‌పేస్ట్ తరాతరాలుగా గొప్పపేరు, కోట్లాది రూపాయలు సంపాదించడానికి కారణం యిదే – నూటికి 90 రూపాయలు దేవునికిచ్చిన రోజులు కూడా ఆయన జీవితంలో వున్నాయంటే నమ్మడం చాలాకష్టం.

4. నీ వ్యక్తిగత, కుటుంబ జీవితంలో విపరీతమైన దీవెనలు పొంది, వాటిని అనుభవించాలంటే, నీ స్వంతపథకాలు ఏమీ పనిచేయవు. నీతోపాటు నీవు సహవాసం పంచుకుంటున్న అనేకులు, నీచర్చిలో వున్నవారు సుఖమైన జీవితం అనుభవించాంటే, లోటులేకుండా బ్రతకాలంటే, అన్ని అవసరాలు తీరాలంటే, నీ సంఘంలోనున్న పేదలు, దరిద్రులు, విధవరాండ్రు తృప్తిగా తిని సమాధానంగా వుండాలంటే అది నీమీద ఆధారపడి వుంటుంది. "పదియవ భాగమును, ప్రతిష్టితార్పణలను" "నా మందిరపు నిధిలోనికి తీసుకుని రండి" అని చెప్తున్నాడు ఆదేవుడు. ఇలాచేసి దేవుణ్ణి పరీక్షించండి. ఆకాశపు వాకిండ్లు తిప్పి, మీరు పట్టజాలనంత విస్తారముగా దీవెనలు ఎందుకు కుమ్మరించడో చూడండి. నీదేశ ఆహారసమృద్ధి దీనిమీదే ఆధారపడి వుంటుంది.

## ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి రూ. 1000 కోట్ల నిధులు

మచిలీపట్నం, క్రైస్తవనాడు ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ. 1000 కోట్ల నిధులను కేటాయించింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జాతీయ షెడ్యూల్ కులాల ఆర్థిక అభివృద్ధి సహకార సంస్థ ఈ నిధులను విడుదల చేసిందని డైరెక్టర్ వి.ఎలీషా తెలిపారు. కృష్ణాజిల్లా నూజివీడులో ఇటీవల ఆయన ఓ ప్రకటన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని వెనుకబడిన కులాల అభివృద్ధికి ఈ నిధులు వినియోగిస్తామని ప్రకటించారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిధుల్లో రూ. 311 కోట్లను ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమం కింద పేదలకు ఇళ్లస్థలాలు, వాణిజ్యపంటలు, ఉద్యానవన రైతులకు ఆర్థికసాయం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలు వారి జీవన ప్రమాణాలు పెంచుకునేందుకై ఈ పథకాలు ఉపయోగపడతాయని ఆయన వివరించారు.

## పరిశ్రమల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహం : వైఎస్

కడప, క్రైస్తవనాడు ప్రతినిధి: కడప జిల్లాలో బ్రహ్మణి స్టీల్స్‌ను బినామీ పేర్లతో తాను, తన కుమారుడు నిర్మాణం చేస్తున్నట్లు ప్రతిపక్షాలు చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖరరెడ్డి మండిపడ్డారు. ఇటీవల కర్మాగార శంకుస్థాపనకు విచ్చేసిన వైఎస్ అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బ్రహ్మణి స్టీల్స్‌కు తాను పదివేల ఎకరాలు ధారాదత్తం చేశాననటం సబబు కాదన్నారు. ఎవ్వరూ నివసించని, ఏ విధంగా ఉపయోగపడని భూములనే ఫ్యాక్టరీ నిర్మాణానికి కేటాయించారన్నారు. అక్కడ నివసిస్తున్న ప్రజలను నిర్వాసితుల్ని చేశానని ప్రతిపక్షాలు ఆరోపించటం హాస్యాస్పదంగా ఉందని వైఎస్ ఎద్దేవా చేశారు. మరో పత్రిక ఏకంగా లెక్కలు కట్టి 110 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని రాయటం అవాస్తవం అన్నారు. మంచి జరుగుతుంటే సంతోషించాల్సిందిపోయి ప్రతిపక్షాలు ఏదో రకంగా బురద జల్లటానికే పూనుకున్నాయని వైఎస్ ఆరోపించారు. తన సొంత ప్రయోజనాలకోసం బంధువులు, పిల్లల పేర్లతో పరిశ్రమలు నిర్మిస్తున్నట్లు ఆరోపిస్తున్న ప్రతిపక్షాలు నీచ నికృష్టమైన స్థాయికి దిగజారిపోయాయన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో వానలు పడుతుంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఓర్వలేక ఏడ్చే స్థాయికి చేరారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్షాలు కుళ్ళుబోతు తనంగా, ఏడ్పుగొట్టు వ్యాఖ్యలు చేస్తున్నాయని వైఎస్ ఆరోపించారు. బ్రహ్మణి స్టీల్స్‌కు ప్రతిపక్షాల దిష్టి తలిగే అవకాశం ఉందని, అందుకే ఫ్యాక్టరీకి వెంటనే దిష్టి తగలకుండా దిష్టిబొమ్మను కట్టాలని వైఎస్ సూచించారు. కర్మాగారానికి నీటిని అందజేస్తుంటే దాన్ని కూడా ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని వైఎస్ ధ్వజం ఎత్తారు. ఉక్కు ఉత్పత్తికి అవసరమైన నీటిని అందజేస్తున్నా మని, ఒకవేళ నీటి అవసరాలు సరిపోకపోతే సముద్రపు నీటిని శుద్ధిచేసి మరీ అందిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొత్త కొత్త పరిశ్రమలు పుట్టుకొస్తున్నాయన్నారు. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు శరవేగంగా జరుగుతు న్నాయని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల నిర్మాణం వల్ల ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, దానితోపాటు ఆర్థికస్థాయి పెరుగుదలకు తోడ్పడుతుందన్నారు. అలాగే భూముల విలువలు పెరుగుతాయని, దాంతో రైతులు లాభపడ తారని తెలిపారు. పరిశ్రమల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తన శక్తిమేరకు సహాయం అందిస్తుందని వైఎస్ వెల్లడించారు.

RNI APTEL/2006/17980 "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" –బైబిల్ Postal Regd. No. VSP-142/07-09

యేసుక్రీస్తును ఆశ్చర్యకరరీతిలో జ్ఞానయుక్తంగా వివరిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం మరియు కేంద్రప్రభుత్వం, పోస్టల్ రిజిస్ట్రేషన్ పొందిన మొట్టమొదటి పక్షపత్రిక.

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu1@yahoo.co.in
y_kanakaraju1@yahoo.co.in

1 2 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
1st Anniversary

ప్రియమైన దేవునివారలారా!

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక ప్రారంభించబడి దిగ్విజయంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. కాబట్టి క్రీ॥శ॥ 2007 ఆగష్టు ద్వితీయార్థంలో తొలివార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవనాడు ప్రత్యేకంగా రూపుదిద్దుకొంటుంది. క్రైస్తవనాడులో మీ ప్రకటనలేవైనా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలకు తెలుస్తాయి. ఇదొక ప్రత్యేకతగా గుర్తించబడింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను మల్టీకలర్‌లో రూపుదిద్దుటకు మీ వంతు సహకారాన్ని మేము కోరుతున్నాం. మీ "వాణిజ్య ప్రకటనలు" "సంఘాల చరిత్ర, కార్యక్రమాలు" "సంస్థలు, సేవాకార్యక్రమములు" "దేశసౌభాగ్యానికి దోహదపడే అంశాలు" "సంస్థల వివరాలు, అధిపతుల వ్యక్తిత్వ, నాయకత్వ అధికృతలు" మొదలగునవేవైనా మాతో పంచుకొని, తద్వారా అశేషాంధ్ర క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలనే మా అభిలాషను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాము. మీరు ఇవ్వదలుచుకున్న వివరాల కొరకు మీ పిలుపుకై మేము వేచియున్నామని గుర్తుంచుకుంటారని నమ్ముతున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సమకాలీన విషయాలతోబాటు, బైబిలునందు అనేక ఆశ్చర్యకర సంగతులు, అంశాలు వివరించబడతాయి. బైబిలుపై మీకున్న సందేహాలు తీర్చుకొనుటకు సమయం తక్కువ వుంది. కాబట్టి మీకున్నటువంటి సందేహాలను మాకు వ్రాసి తగు జవాబు ప్రత్యేక సంచికలో పొందగలరు. ఆసక్తిగలవారు వెంటనే వ్రాయండి. యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మనందరికిని తోడైయుండును గాక!

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమపరచబడు నిమిత్తమును... మా కొరకు ప్రార్థించుడి –బైబిల్

సంప్రదించండి : 17–108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాగుడి వెనుక
హనుమంతవాక జంక్షన్, విశాఖపట్నం – 53040
9849134647, 9393121588, 9866113513

చదవండి! చదివించండి!! సహకరించండి!!!

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-13

- ఎడిటర్

✶ యెహోవానగు నేను నిన్ను మొత్తువాడనై యున్నానని నీవెరుగునట్లు నీయెడల కటాక్షముంచకయు కనికరము చూపకయు నుందును, నీ ప్రవర్తన ఫలము నీవనుభవింపజేసెదను



# కె.ఎ.పాల్ × కాంగ్రెస్



## బైబిల్ ప్రామాణికంగా ఒక సమీక్ష

## క్రీ॥శ॥ 2007 జూన్ నెల క్రైస్తవలోకంలో విస్మయం!

## ఘాటుగా స్పందించిన ప్రభుత్వం !!

మిగతా కొంచెం సమయంలో కొంత రాజకీయులను చూపిసత్తా వీరి ఆధిక్యతను లోకానికి కనబర్చుట. ఏదో కొంచెం సమయం మిగిల్తే అది కూడా వాక్యానికి పూర్తిగా వినియోగించకపోవుట. ఇవన్నీ వీరి టి.వి.

ప్రభువును వేడుకొని క్షమాపణ పొందాలని చెప్తున్నారు. ఈయనకు అంత తగ్గింపు ధోరణిలేదని అందువల్ల ఈయన ప్రభువిచ్చు క్షమాపణను పొందలేడని ఎందరో విన్నవిస్తున్నారు. సామాన్యులకే కె.ఎ.పాల్ వ్యాఖ్యలు వితండంగా, చోద్యంగా కన్పిస్తున్నాయని స్పష్టంగా తెలుస్తున్నాయి. సర్వోన్నతుడైన దేవుని

# కె.ఎ.పాల్ వాదనలను బలపర్చని, సహకరించని క్రైస్తవులు?..

కార్యక్రమాలను చూచువారికి స్పష్టంగా తెలుస్తాయి. ప్రభువు వాక్యానికి వీరిచ్చిన సమయం తక్కువ. ప్రోగ్రాం మొదట్లో డేవిడ్‌రాజు ప్రసంగం కొంత నయం. వాక్యానికి ప్రాముఖ్యతుంటుంది. ఆయన చెప్పే వాక్యానికి విరుద్ధంగానే బయట

## పిచ్చిప్రేలాపనలుగా జమకట్టబడిన కె.ఎ.పాల్ వాదనలు

## క్రైస్తవులకిది తగునా? అని ప్రశ్నించిన విజ్ఞులైన క్రైస్తవులు


తెలియజేయు గ్రంథం బైబిలు కోణంలో పరిశీలిస్తే.... ఈలాగున బ్రతుకుట క్రైస్తవులెవ్వరికిని వద్దని, ఇట్టి దౌర్భాగ్యపు పరిస్థితి "ఎవ్వరికీ" రాకూడదని ప్రభువును నిరంతరం ప్రార్థిస్తామని భక్తులైన క్రైస్తవులెందరో సాక్ష్యమిసత్తా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**ముందు ముందు రోజుల్లో క్రైస్తవులెలా మసలుకొని తనయెడల "భయభక్తులు" కలిగి ఉండాలో రుచి చూపించిన ప్రభువైన యేసుక్రీస్తు అని బహిరంగంగానే చర్చిస్తున్న భక్తిపరులైన క్రైస్తవులు.**

**హెచ్చించిన దేవుడే పడద్రోయ సమర్థుడని భయం కలిగి జీవించాలని లేఖన పండితులైన వారి హెచ్చరిక!**

ఆయన మాటల ధోరణి చేతలు ఉంటాయని ఆంధ్రాలో వారినెరిగిన అనేకులు చెప్తుంటారు. వాక్యమైన యేసుక్రీస్తుని ఘనపరచని ఎవ్వరికైనా ఇదేగతి పడ్తుందని దేవుడు క్రైస్తవలోకానికి స్పష్టంగా బయల్పరచినట్లుందని విజ్ఞుల అభిప్రాయం. ప్రభుత్వం, ప్రభుత్వాధికారులపై ఈయన చేసిన ఆరోపణలు రాజకీయంగా నిలబడ్తాయా? అనుమానమే. వారు కె.ఎ.పాల్‌ను ఒక పిచ్చివాడిగా వర్ణించారు. ఎంతో ఉన్నతస్థితిని కె.ఎ.పాల్‌కు దేవుడిస్తే తన స్వయంకృతాపరాధం వల్ల ఈయన లోకానికి పిచ్చివాడిగా పిల్లచేష్టలు చేయువాడిగా రాజకీయులచే ప్రకటించబడ్డాడు. అత్యున్నత స్థితిని దేవుడిస్తాడు. అది కాపాడుకోవడం తమ జీవితంతో క్రైస్తవులకుండ వలసిన లక్షణం.

క్రైస్తవులకు ఇకపై లోకంలో కె.ఎ.పాల్ ఉచ్ఛస్థితి, అధోస్థితులే కనువిప్పు కలిగిస్తాయనుటలో సందేహంలేదని విజ్ఞుల మాట. ఇకపై ఉపమానాలుగా కె.ఎ.పాల్ జీవితాన్ని వాడుకోవచ్చని ఎందరో చిరుపాస్టర్ల అభిప్రాయం. క్రైస్తవులకు కూడని ప్రవర్తనతో ప్రపంచానికి విస్మయం కలిగించారని కె.ఎ.పాల్ మీద అనేకుల అభిప్రాయం. ప్రభుత్వాధికారులు ప్రభువు దగ్గర క్షమాపణ పొందాలని కె.ఎ.పాల్ చెప్పుట విన్న క్రైస్తవులు ముందు కె.ఎ.పాల్








పోలీసుల బందోబస్తుతో ప్రశాంతంగా జరిగిన సభలు



సభలకు నామమాత్రంగా హాజరైన విశ్వాసులు ఏం జరుగుతుందో చూద్దామని వచ్చిన ఇతరులు

సభలు జరుగుతున్న రెండో రోజు ఉదయం.... అసలు మనుష్యులే కానరాని దృశ్యం






చివరి రోజు....

RNI APTEL/2006/17980



# బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ & యుపిఎఫ్ వారి దేవుని కార్యాలు

## సువార్త కూటములు నరపాం, కొత్తవలస దరి




<u>క్రైస్తవనాడు ప్రతినిధి, విజయనగరం:</u> కొత్తవలస దరి నరపాంలో బిషప్ డా॥కె.జాన్ పీటర్ ముఖ్య ప్రసంగీకులుగా క్రీస్తు రక్షణ సువార్త కూటములు మరియు సేవకుల సదస్సు 25, 26, 27 జూన్ 2007న నరపాం, కొత్తవలస దరి, విశాఖజిల్లా మూడు రోజుల సభలు ఆద్యంతం ఘనంగా జరిగాయి. బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ ముఖ్య ప్రసంగీకులుగా సభకు వచ్చి బలపరిచారు. నరపాం మందిరం క్రిందటేడు యుపిఎఫ్ వారిచే నిర్మించి ప్రతిష్టింపబడింది. ప్రతి సంవత్సరం మందిర ప్రతిష్ట జరిగిన రోజుకు ముందుగా రెండురోజులు అనగా మొత్తం 3 రోజులు సువార్త కూటములు జరుపుట యుపిఎఫ్ వారి ఆనవాయితి. అదే ప్రకారం నరపాం మందిరం నుందు సభలు జరిపారు. పాస్టర్ ఎ.జె.భూషణం మూడు రోజులను ప్రభువుకు మహిమగా జరుగునట్లు తగు ఏర్పాట్లు చేసారు. కాపరి భూషణం యుపిఎఫ్ కు అధ్యక్షులు అవుట మూలాన సభలను ఆశక్తికరంగా జరుపు ఏర్పాట్లను యుపిఎఫ్ వారందరూ పాల్గొన్నారు. మధ్యలో ఒక రోజు సేవకుల సదస్సు ఏర్పాటు చేశారు. బిషప్ డా॥ కె.జాన్‌పీటర్ సభలు జరుపుటకు అవసరమైన సహకార మందిస్తూ వాక్యాన్ని 3 దినాలు బోధించారు.



## దైవసేవకుల సదస్సు ఒంగోలు

సిస్టర్ సుగుణమ్మ ఆధ్వర్యంలో ఒంగోలునందు జూన్ 18, 2007న సేవకుల సదస్సు బహుఘనంగా జరిగింది. ఈ సదస్సు ఏర్పాటు చేయుటకు తాము 2 నెలలనుండి ప్రార్థించామని సుగుణమ్మ చెప్పారు. ప్రభువు వారి మొర విని సదస్సు బహు ఘనంగా జరుగుటకు కావల్సిన సహాయం దయచేసారని చెప్పారు. ఆమె స్త్రీయైనను సదస్సును ఆశ్చర్యకరంగా జరుపుటనుబట్టే ప్రభువు ఆమె మొరను విన్నట్లు స్పష్టంగా తెలుస్తుందని కాపర్లు సాక్ష్యమిచ్చారు. ఆమె తన సువార్తా జీవితంలో అనేక వ్యయ ప్రయాసలను ఆనందంతో భరించారని తెలిసింది! సంఘాన్ని నడిపించుటలో ఆమె చూపే ప్రేమే ఆమెను క్రీస్తులో బలంగా ఎదుగునట్లు చేసిందని పరిసరవాసులు చెప్తున్నారు. సదస్సుకు హాజరైన సేవకులు, సేవకురాళ్ళు బిషప్ డా॥ కె.జాన్‌పీటర్‌ను గూర్చి విన్నవారే గాని చూచినవారు కారు. వారాయన ప్రసంగాన్ని విని దైవసేవకులకు ఇంతటి గౌరవం ఇచ్చి మాట్లాడే వారిని మేమింతకు మునుపెన్నడును చూడలేదని సాక్ష్యమిచ్చారు. సుగుణమ్మ నమ్మకమైన సేవకురాలైనను ఆమెకు సేవలో సహకరించువారు అంత నమ్మకస్తులు కాదని తెలుస్తుంది. ఈ విషయంలో ఆమె కొంత జాగరూకత వహిస్తే సేవ మరింత విస్తరిస్తుందని కూడిన వారెందరో హితవు పలికారు. సేవలో ఇటువంటివన్నియు మామూలే అనుకోకుండా జాగ్రత్త వహించవలసిన అవసరం ప్రతి కాపరిపైన ప్రతి మినిస్ట్రీ అధినేతపైన ఉందని గుర్తెరుగువారే తమ సేవను, సంస్థను నిలబెట్టుకొనగలరని అనేకమంది అభిప్రాయపడ్డారు.


సిస్టర్ జి.సుగుణమ్మ

'క్రైస్తవనాడు'కు జిల్లా / ప్రాంతాల వారీగా ఏజెన్సీ కొరకు సంప్రదించండి
సెల్ : 9849134647, 9393121588

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
కొరకు ప్రార్థించండి!

చందాదారులుగా చేరి ప్రోత్సహించండి !!



Printed & Published and Edited, Owned by Y. Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 40, Andhrapradesh, Ph : 9849134647, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Off-set printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam -20